పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు



# పక్షులు కూడా వాలని ప్రాణాంతక చెట్లు

**అమ్మో.. కోనో కార్పస్ మొక్కలు**

**ఈ చెట్లతో పర్యావరణ సమతుల్యతకు విఘాతం**

**చర్మ, శ్వాస కోసం వ్యాధులు వచ్చే ప్రమాదం**

**మున్సిపాలిటీలో విరివిగా మొక్కలు పెంపకం**



**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటారు పెద్దలు. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతుంటారు. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడడంతో పాటు వాతావరణ సమతుల్యానికి మొక్కలు ఎంతగానో దోహద పడుతుంటాయి. కానీ అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని అనుకోకూడదు. పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని చేకూర్చే చెట్లూ ఉంటాయి. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూప్ మొక్కలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్ల పక్కన విరివిగా నాటుతున్నారు. పచ్చదనం, అందం కోసం పెంచే వీటివల్ల నష్టమే ఎక్కువ జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రోడ్ల పక్కన, డివైడర్ ల పక్కన, ఆయా ప్రాంతాల్లో పచ్చదనం, అందం కోసం ఈ మొక్కలను నాటుతున్నారు. అందం సంగతి అటుంచితే వీటి వల్ల జరిగే నష్టాన్ని ఎవరు గుర్తించడం లేదు. ఈ మొక్క అమెరికాలోని ఫ్లోరిడ తీర ప్రాంతానికి చెందినది. ఇది అక్కడ మడ అడవుల ప్రాంతాల్లో పెరుగుతుంది. చక్కని ఆకృతి, చూడముచ్చటగా ఉండడంతో ఈ చెట్టు అందరిని

తరువాయి 4లో..

### తెదేపా కార్యకర్తలపై పెట్టిన

# అక్రమకేసులను ఎత్తేయాలి

**తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే**



రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న మోషే , ప్రతాప్ కుమార్

**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 మే నెల నుండి 2024 జూన్ నెల వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకొని పోలీసులచేత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును శుక్రవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం

తరువాయి 4లో..

### రాచర్ల జగనన్న కాలనీలో

# త్రాగు నీటి కోసం జనం అగచాట్లు

**ఖాళీ బిందెలతో నిరసన**

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 26**

రాచర్ల మండలంలోని జగనన్న కాలనీలో త్రాగునీటి కష్టాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి కష్టాలు తీర్చాలని ఖాళీ బిందెలతో కాలనీవాసులు శుక్రవారంనాడు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జగనన్న కాలనీవాసులు మాట్లాడుతూ మూడు నెలల క్రితం బోరు చెడిపోయిందని అప్పటి నుంచి నీటి కష్టాలతో అల్లాడుతున్నమని అధికారులకు ,పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్నా నాధుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.మా కాలనీ తిప్ప పై గృహాలు ఉన్నాయాని త్రాగు నీటిని తెచ్చుకోవాలంటే కింది నుంచి పైకి రావాలంటే తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నాన్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పాలకులు స్పందించి మా కాలనీలో నీటి కష్టాలు తీర్చాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.







### బెస్తవారిపేట మండలంలో

# పనిచేయని ఆధార్ కేంద్రాలు..?

**ఇతర మండలాలకు పరుగులు తీస్తున్న విద్యార్థిని విద్యార్థులు**

**ఆధార్ కేంద్రాల దగ్గర విద్యార్థుల తల్లిదండ్రులు పడికాపులు ..!**

**పట్టించుకోని జిల్లా స్థాయి అధికారులు...!!**



**పెన్ పవర్, బేస్తవారిపేట జులై 26**

జిల్లాలో పశ్చిమ ప్రకాశం లోని బేస్తవారిపేట మండలంలో ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురవుతూ ఇతర మండలాలకు పరుగులు పెడుతున్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం తల్లికి వందనం పథకం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అమలు కావాలి అంటే విద్యార్థిని విద్యార్థుల ఆధార్ కార్డులు మరియు వారి తల్లి ఆధార్ కార్డులు ఆధార్ సెంటర్లలో అప్డేట్ చేయించుకోవాలని ప్రభుత్వం

తరువాయి 4లో..

# అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం!



**జిల్లా ఎస్ పి దామోదర్**

**పొదిలి, పెన్ పవర్ జూలై 26**

జిల్లాలో అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని ప్రకాశం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ హెచ్చరించారు శుక్రవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి , పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును పరిశీలించారు అలాగే నేర సమాచారాన్ని పరిశీలించిన ఎస్ పి దామోదర్ అవసరమైన సలహాలు సూచనలు పోలీసు అధికారులకు అందించారు అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నా, ఎవరు నిర్వహిస్తున్న వారు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ పి దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు పొదిలి పట్టణంలోని జూనియర్ కళాశాల రోడ్డులో ఈవ్ టీజింగ్ ఎక్కువగా జరుగుతుందని, కొందరు ఆకతాయి యువకులు మోటార్ సైకిల్ లను సైలెన్సర్లు తో విపరీతంగా శబ్దం చేస్తూ, యువతులను వేధిస్తున్నారని విలేకరులు ఎస్ పి దృష్టికి తీసుకుని వెళ్ళగా, అందుకు స్పందించిన ఎస్ పి దామోదర్ అటువంటి ఆకుతాయి చేష్టలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, అటువంటి వారి



తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# పక్షులు కూడా వాలని ప్రాణాంతక చెట్లు




ఆకర్షిస్తుంది. ఈ మొక్కలు తక్కువ సమయంలో ఎదుగుతూ ఉంటాయి. దీనిని నుంచి వచ్చే పుప్పోడి వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరం. దీని వల్ల శ్వాసకోశ వ్యాధు లు, రక్తపోటు, గుండెపోటు వంటి ఇతర వ్యాధులు సంభవిస్తూ ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కరోనా సోకిన వ్యక్తిశ్వాస కోశ సమస్యలతో ఎలా ఇబ్బందులు పడుతారో అంతకంటే ఎక్కువ ఇబ్బందులు పడే అవకాశంఉంది. వృక్షాలు అందరినీ అక్కున చేర్చుకుని ఆయుష్షును అందిస్తుంటే ఈ కోనో కార్పస్ మొక్కపై పక్షులు కూడా వాలవంటే ఇవి ఎంత ప్రమాదకరమో ఆలోచించాలి. హరిత విప్లవం కార్యక్రమంలో భాగంగా గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో సుందరీకరణ పేరుతో కందుకూరులో రోడ్ల పక్కన మున్సిపాలిటీ అధికారులు ఈ కోనో కార్పొస్ మొక్కలను నాటారు. అవి ప్రస్తుతం ప్రాణాంతకంగా మారి ఉన్నాయి. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికలిగించే ఈ మొక్కలను తొలిగించి వాటి స్థానంలో పూలమొక్కలతో పాటు పర్యావరణానికి ఉపయోగపడే మొక్కలను నాటాలని పట్టణ ప్రజలతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. తిక్కలోడు తిరునాళ్ళకి వెళ్తే ఎక్కడం దిగడం సరిపోయింది అన్న చందంగా ఈ చెట్లు పెరగడం వాటిని మున్సిపాలిటీ అధికారులు ఏపు గా పెరిగిన కొమ్మలు నరకడం పరిపాటయింది. రోడ్ల కిరివైపులా కరెంటు తీగల కింద ఈ మొక్కలు వేయడంతో ఇవి అసలే వేగంగా పెరగడం విద్యుత్ కు తీవ్ర అంతరాయంగా ఏర్పడటంతో అధికారులకు కొట్టివేయడమే సరిపోతుంది.

**డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కోనోకార్పస్ చెట్లను తొలగించేనా....** కోనో కార్పస్ మొక్కల వల్ల ప్రజల ప్రాణాలతో పాటుపర్యావరణానికి ముప్పు ఉందని అలాంటి మొక్కలను తొలిగించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించి ఉన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఆహ్లాదం కోసం రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన ఉన్న కోనో కార్పస్ మొక్కల వల్ల ప్రాణాంతక సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు ఆ మొక్కలను తొలిగించే చర్యలు చేపడుతారా... లేక ఆహ్లాదమే ముఖ్యం.. ప్రజల ఆరోగ్యంతో మాకు పనేంటి.. అనివదిలేస్తారా వేచి చూడాలి మరి.

# బేస్తవారిపేట మండలంలో పనిచేయని ఆధార్ కేంద్రాలు..?

నిర్దేశించింది. గతంలో ప్రభుత్వం ప్రజల అవసరాలు తీర్చేందుకు బేస్తవారిపేట మండలంలోని గలిజేరుగుల్ల,పూసలపాడు,బేస్తవారిపేట గ్రామ సచివాలయాలలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఆయా గ్రామ సచివాలయాలలో ఆధార్ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ అప్డేషన్ జరగకపోవడంతో ఆయా కేంద్రాలు నేడు నిరుపయోగంగా మారాయి. కొన్ని సచివాలయాలలో ఆధార్ అప్డేషన్ కు మిషనరీ పని చేయకపోవడం ఒక కారణం కాగా, కొన్ని కేంద్రాలలో ఆధార్ అప్డేషన్ కాకపోవడం తో బేస్తవారిపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయానికి ఈ విషయాన్ని జిల్లా అధికారులకు స్థానిక మండల స్థాయి అధికారులు తెలియజేశారో లేదో తెలియదు కానీ ప్రజలు మాత్రం కంభం రాచర్ల, గిద్దలూరు మండలాలకు వెళ్లి ఆధార్ అప్డేషన్ చేయాల్సి వచ్చిందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఆధార్ కేంద్రాలు పని చేస్తున్నాయని ఇక్కడి కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్న సమాధానం చెప్పే వారి పరువు పోయారని ప్రజలు వాపోతున్నారు. కంభం, గిద్దలూరు తదితర మండలాల్లోని సచివాలయాలలో అక్కడి సిబ్బంది ఉదయం 8 గంటల నుండి అక్కడికి వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు టోకెన్ నెంబర్లు ఇస్తూ ఉన్నారని, ఉదయం 10 గంటల తర్వాత ఆ టోకెన్ నెంబర్ల ప్రకారమే ఆధార్ అప్డేషన్ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. జిల్లా అధికారులు మాత్రం ఆధార్ అప్డేషన్ కు వారం రోజులు ఇచ్చిన గడువు ముగుస్తుండడంతో తమ పిల్లలకు తల్లికి వందనం పథకానికి అర్హులం అవుతామో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బేస్తవారిపేట మండలంలోని పూసలపాడు, గలిజేరుగుల్ల, బేస్తవారిపేట గ్రామ సచివాలయాలలో ఆధార్ కేంద్రాలను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తెదేపా కార్యకర్తలపై పెట్టిన అక్రమకేసులను ఎత్తేయాలి

పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (జగన్ మోహన్ రెడ్డి) ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు మోషే మీడియా దృష్టికి తీసుకొచ్చారు. అధ్యక్షులను కలిసిన వారిలో మోషేతో పాటుగా ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తాం!



మోటార్ సైకిల్ స్వాధీనపరచుకోవడంతోపాటు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, అధిక మొత్తంలో పెనాల్టీలు విధించాలని పోలీసు అధికారులను ఆదేశించారు ఈవ్ టీజింగ్, రౌడీయిజం, త్రాగుబోతుల బెడద లాంటి వాటిపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అటువంటి వాటిని కఠినంగా అణచివేయాలని ఎస్ పి దామోదర్ ఆదేశించారు అలాగే పొదిలి పట్టణంలోని ట్రాఫిక్ పై కూడా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన మోటారు సైకిళ్లను ఆయన పరిశీలించారు అనంతరం పోలీసు శాఖ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును పరిశీలించిన ఎస్ పి దామోదర్ అక్కడి నిర్వాహకులు, సిబ్బందితో మాట్లాడి పెట్రోల్ బంక్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు పోలీసు శాఖ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ బంకు వల్ల ఎటువంటి చెడ్డ పేరు లేకుండా వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ ను అందించాలని ఎస్ పి దామోదర్ సూచించారు అనంతరం పొదిలిలోని పురాతనమైన పోలీస్ స్టేషన్ రీ మోడలింగ్ పనులను పరిశీలించిన ఎస్ పి దామోదర్ సంతృప్తి వ్యక్తం చేశారు పురాతనమైన పోలీస్ స్టేషన్ ను ఆధునాతనంగా, అందంగా తీర్చిదిద్దుతున్న పొదిలి సి ఐ మల్లికార్జున రావు, పొదిలి ఎస్ ఐ కోటయ్యలను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైస్ చాన్సలర్‌ను కలసిన బెల్లంకొండ దంపతులు



**పొదిలి, పెన్ పవర్ జూలై 26**

కాకినాడ యూనివర్సిటీ నూతన ఇన్ చార్జి వైస్ చాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.వి.ఎస్.జి మురళీకృష్ణ ను శుక్రవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ కృష్ణమూర్తిని పుష్పగుచ్ఛం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి బెల్లంకొండ దంపతులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే వారి విద్యాసంస్థల నిర్వహణ గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు అలాగే ఆయన రచించిన ది టీచర్, బికమింగ్ జీనియస్ తదితర పుస్తకాలను బెల్లంకొండ దంపతు లు శ్రీనివాసరావు, విజయలక్ష్మి లకు అందజేశారు.

## ఘనంగా మడ మొక్కల పరి రక్షణ దినోత్సవం




**వేటపాలెం, జూలై 26,పెన్ పవర్**

ప్రపంచ మడ అడవుల పరిరక్షణదినోత్సవసందర్భంగా, వేటపాలెం మండలం, పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్ నందు, ట్రీ ఫౌండేషన్ - ఐటిసి బంగారు భవిష్యత్ ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ సహకారం తో, నిర్వహిస్తు న్న మడ మొక్కల నర్సరీ వద్ద, మడ మొక్కల పరిరక్షణ దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించా రు.ముఖ్య అతిథిగా పాల్గొన్న వేటపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై. జాన్సన్ పాల్గొని మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం పరి రక్షణలో మడ మొక్కలే ప్రధాన భూమిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శవనం చంద్రా రెడ్డి అధ్యక్షత వహించి మాట్లా డుతూ, సముద్ర తీర ప్రాంత గ్రామాలకు, మడ మొక్కలు, సముద్ర తాబేళ్లు మిత్రులు అని పేర్కొన్నారు. సునామీల నుండి రక్షణ పొందాలంటే, మడ మొ క్కల ను పెంచుకోవాలన్నారు అలాగే మత్య సంపద కూడా, మడ అడవులు వున్న చోట అధికంగా ఉంటుందని తెలిపా రు. కార్యక్రమంలో చీరాల ఐ టి సి- ఐఎల్ టి డి డివిజన్ హెచ్ ఆర్ మేనేజర్ సి.జె.విజయ లక్ష్మి, సేఫ్టీ అధికారి ఎం ఎస్ ఎ న్ రెడ్డి ల ఆధ్వర్యంలో, తీరం నందు కాకి పొన్న, పొన్న, పెద్ద గదర,దుడ్డు పొన్న, నల్ల మడ జాతుల మడ మొక్కలను హాజ రైన వారితో నాటించారు. కార్య క్రమంలో సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ కోట గౌరి నాయుడు, ప్రో గ్రాం మేనేజర్ ఎ.నిరంజన్, సీని యర్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ డి. సాయి గౌతమ్, పుల్లరి పాలెం బీట్ అధికారి బి.శిరీష ,పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామం పెద్ద కాపు కోడూరి జాలయ్య, గ్రామ ప్రజలు సముద్ర తాబేళ్లు సంరక్షకులు జయరాం, వెంక టేశ్వర్లు, ఏటిమోగ, రామచంద్ర పురం, కుంకుడు చెట్ల పాలెం, రామాపురం, సూర్య లంక గ్రా మాల సముద్ర తాబేళ్లు సంరక్ష కులు ట్రీ ఫౌండేషన్ అకౌంటెంట్ ఇ.దేవ శాంత కుమార్, సంయు క్త జిల్లాల సమన్వయకర్త శవ నం చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# వీరుల పోరాటంతోనే కార్గిల్ విజయం



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల జులై 26**

చీరాల పట్టణం అంబేద్కర్ భవన్లో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ప్రతినిధి గౌతమ్ కుమార్ హాజరై యారు. సరిహద్దులలో వీరుల అవిశ్రాంత పోరాటంతోనే దేశ ప్రజలందరూ ప్రశాంతంగా ఉన్నారన్నారు. ప్రపంచంలో అనేక దేశాల మధ్య యుద్ధాలు జరిగినప్పటికీ కార్గిల్ యుద్ధం మాత్రం అరుదైనదన్నారు. కొండపైన పాకిస్తాన్ సైనికులు ఉంటే కొండ కింద ఇండియా సైనిక దళం ఉందన్నారు. అయితే ఈ యుద్ధం మే నెలలో ప్రారంభమైనప్పటికీ జూలై 26వ తేదీన త్రివర్ణ పతాకాన్ని ఇండియా సైనికులు కార్గిల్ భూభాగంలో ఎగరవేశారన్నారు. ఇక యుద్ధం వెనక ప్రధానమంత్రి,రక్షణ మంత్రి సైనికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. అనేకమంది భారత వీరులు యుద్ధంలో మరణించినప్పటికీ వారి కుటుంబాలు దేశం కోసం ధైర్యంగా నిలబడ్డాయన్నారు. ఇటువంటి వీరుల పోరాటాలను గురించి ప్రతి విద్యార్థి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో యువమోర్చ జిల్లా ప్రతినిధి మాణికుమార్, బీజేపీ నాయకులు వెంకటరమణారావు,హేమంత్ కుమార్,చంద్రశేఖర్, గోలి దేవేందర్ నాథ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## చేనేత రంగ అభ్యున్నతికి, ఎన లేని కృషి చేసిన
# మహనీయులు ప్రగడ కోటయ్య

### టిడిపి యువ నేత డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్









**చీరాల, జూలై 26, పెన్ పవర్**

సమ సమాజ స్థాపన కోసం, చే నేత రంగ అభ్యున్నతికి, ఎనలే ని కృషిచేసిన మహనీయులు ప్రగడ కోటయ్య అని, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కుమారుడు, యువ నేత డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు.ప్రము ఖ జాతీయోద్యమనాయకుడు, చేనేత పరిశ్రమ రక్షణ కోసం పోరాటం చేసిన యోధుడు, ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా, చీరాల డి.జి.కె పార్క్ సమీపంలో ఉ న్న, ప్రగడ కోటయ్య విగ్రహానికి డాక్టర్ మహేంద్ర నాథ్ పూల మాల వేసి, ఘనంగా నివాళుల ర్పించారు. అక్కాయి పాలెం ఎత్తిపోతల పథకానికి, ప్రత్యేక పూజలను డాక్టర్ మహేంద్ర నాథ్ నిర్వహించారు. అన్నా క్యాంటీన్ పనులను పరిశీలిం చారు. తొలుత కార్గిల్ దివస్ ను పురస్కరించుకుని, సైనికు లకు నివాళులర్పించారు. ఆ యా కార్యక్రమాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కార్గిల్ అమరవీరుల దివస్



**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 26**

భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సమాఖ్యకార్యాలయ సిబ్బంది,మండల పరిషత్,రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఏపీఎం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో 25వ కార్గిల్ అమరవీరుల దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏపీఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ 1999 జూలై 26వ తేదీన భారత సైనికులు పాకిస్తాన్ సైనికులతో పోరాడి సాధించిన గొప్ప విజయం అని ఆయన వివరించారు. ఆ యుద్ధంలో అసువులు బాసిన వీర సైనికుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరిండెండెంట్ జలజ,మండల సమాఖ్య కోశాధికారి కట్టా జ్యోతి,శ్రీనిధి మేనేజర్ అశోక్,ఎఫ్ ఎ లుక్కా శివగంగా తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ గద్దె ఏడుకొండలు



**పెన్ పవర్ పామూరు జూలై 26**

సి. ఎస్.పురం మండలంలోని అరివేముల గ్రామం నందు ఎస్సీ కాలనీ లోని శుక్రవారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గద్దె ఏడుకొండలు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గద్దె ఏడుకొండలు మాట్లాడుతూ మెడికల్ క్యాంపు నందు 65 ఓపిలను పరీక్షించామని వారు అన్నారు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని .బీపీ, షుగర్, కిడ్నీ వ్యాధులు, చర్మ వ్యాధులు, పక్ష వాతం,దగ్గు, జలుబు, జ్వరం సీజనన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం రోగులకు బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోట్లూరు ఎనర్జీ అసిస్టెంట్ రమేష్ కు విద్యుత్ షాక్

## స్తంభం పైనుండి పడి విరిగిన కాలు. ఒంగోలు వైద్యశాలకు తరలింపు.

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 26**

పోట్లూరు గ్రేడ్-2 జేఎల్ఎం (ఎనర్జీ అసిస్టెంట్) రమేష్ కు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై స్తంభం పైనుండి పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం పోట్లూరు వ్యవసాయ ఫీడర్ లైన్ పై మరమ్మతులు చేసేందుకు ఎక్కగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై స్తంభం పైనుండి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో కుడిచేయి స్వల్పంగా కాలగా, కుడికాలు విరిగినది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో సమీప పొలాల్లో ఉన్న రైతులు విద్యుత్ స్తంభం వద్దకు వెళ్లి చూడగా రమేష్ కిందపడి ఉండటం గమనించి 108 కి సమాచారం ఇచ్చారు. దీనితో ఎనర్జీ అసిస్టెంట్ రమేష్ ను హుటాహుటిన ఒంగోలు ప్రయివేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నదని, రెండు రోజుల్లో విరిగిన కాలుకు ఆపరేషన్ చేస్తారని తెలుస్తుంది.



# టిఆర్ఆర్ కళాశాలలో ముగిసిన జాతీయ సెమినార్







**కందుకూరు పెన్ పవర్ జూలై 26**

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నందు భారతదేశంలో ఆర్థిక సేవలు- అవకాశాలు, సమస్యలు మరియు సవాళ్లు అను అంశం మీద గత రెండు రోజులుగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషియల్ సైంటిఫిక్ రీసెర్చ్ జాతీయ సెమినార్ ముగిసినట్లు టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. జాతీయ సెమినార్ లో ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించి అనేక అంశాలు చర్చకు వచ్చాయి. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాలు , కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు తమ యొక్క పరిశోధన పత్రాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ యొక్క పరిశోధన పత్రాల మీద చర్చా కార్యక్రమానికి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చీరాల శంకర్రావు సమన్వయకర్తగా వ్యవహరించారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం.రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సెమినార్ విజయవంతంగా నిర్వహించిన కళాశాల అర్థశాస్త్ర విభాగాన్ని, సెమినార్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్రని అభినందించారు. ఈ చర్చలు ఫలప్రదమై ప్రజలకు మరింత మెరుగైన ఆర్థిక సేవలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సెమినార్ కు సహకరించిన ఐ సి ఎస్ ఎస్ ఆర్ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్ అర్థశాస్త్ర ప్రొఫెసర్, అలోక్ కుమార్ మిశ్రా తన సందేశాన్నిస్తూ ఈ అంశం మీద సెమినార్ నిర్వహించడానికి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం ఎంచుకోవటం సరైనదని పేర్కొన్నారు. ఈ సెమినార్ లో డిజిటల్ బ్యాంకింగ్, క్రిప్టో కరెన్సీ, మొబైల్ బ్యాంకింగ్, ఆర్థిక కార్యకలాపాల ద్వారా మహిళా సాధికారత సాధన అను అంశాల మీద చర్చలు జరిగినట్టు తెలిపారు. కొన్ని మార్కెట్ కార్య కలాపాల మీద నియంత్రణ వల్ల మెరుగ్గా ఉన్నాయని, మరి కొన్ని కార్యకలాపాలు అంత సజావుగా లేవని ఆయన తెలిపారు. సామాన్య ప్రజలకు అందరూ తమ రోజు వారి కార్యకలాపాల ద్వారా ఆర్థిక వ్యవస్థ కోసం ఎంతో కొంత సహకరిస్తున్నారని అన్నారు. మార్కెట్లో డబ్బుని పెట్టుబడి పెట్టే ముందు అన్ని విషయాల్ని జాగ్రత్తగా అధ్యయనం చేసి, అవగాహన చేసుకుని పెట్టుబడి పెట్టాలని ఆయన సూచించారు. ప్రపంచంలో ఎన్ని ఆర్థిక సంక్షోభాలు వచ్చినా భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటానికి మన బ్యాంకింగ్ వ్యవస్థ కారణమని ఆయన తెలియజేశారు. ఎక్కడైనా పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా పరిశీలించి పెట్టుబడి పెట్టాలని సూచించారు. డాక్టర్ చీరాల శంకర రావు మాట్లాడుతూ ఈ సెమినార్ లో ఎంతోమంది ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రఖ్యాతిగాంచిన ప్రొఫెసర్లు వచ్చి తమ యొక్క విలువైన జ్ఞానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఆర్థిక కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువు కావాలని ఆకాంక్షించారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడుతూ క్రౌడ్ ఫండింగ్, వివిధ యాప్ల యొక్క పని విధానం గురించి వివరించారు. తరువాత ఈ సెమినారు కు విచ్చేసిన ప్రొఫెసర్లకు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు. సెమినార్ కు సహకారం అందించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు, బోధ నేతర సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 90 మంది రోగులకు వైద్య పరీక్షలు

**ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తింపు -10మంది రోగులను ప్రత్యేక వాహనంలో నంద్యాలకు తరలింపు.**

**శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు**

**-రోగులకు ఉచిత రవాణా ఉచిత భోజన, వసతి సౌకర్యం.**

**శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆప్తాలిమిక్ క్యాంపు ఇన్చార్జి తిప్పే స్వామి.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 26**

కొమరోలు లోని శ్రీ బాలాజీ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఆసుపత్రిలో శుక్రవారం నంద్యాల శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 90మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆప్తాల్మిక్ క్యాంప్ ఇన్చార్జి తిప్పే స్వామి నిర్వహించారు. ఆ కార్యక్రమానికి తరలివచ్చిన 90మంది రోగులకు శ్రీ బాలాజీ ఐ కేర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మానం దిలీప్ కుమార్ రెడ్డి, బాల వెంకటరెడ్డి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో 19 మందికి కంటి శుక్లాలు ఉన్నాయని వారికి ఆపరేషన్ చేయవలసి ఉన్నదని డాక్టర్లు రోగులకు తెలిపారు. ఆమేరకు శుక్రవారం10మంది రోగులను శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి చెందిన ప్రత్యేక వాహనంలో నంద్యాలకు తరలించే ఏర్పాటు చేశామని, మిగిలిన 9 మందిని రెండో విడతగా ఆపరేషన్కు తరలిస్తామని తిప్పే స్వామి తెలిపారు .రోగులకు అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి, సురక్షితంగా ఇంటికి చేర్పిస్తామని, కంటి ఆపరేషన్ సందర్భంగా రోగులకు ఉచిత భోజన ,వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లుగా క్యాంపు ఇన్చార్జి తిప్పే స్వామి తెలిపారు. కొమరోలు లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి తమకు సౌకర్యం కల్పించిన శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులకు, క్యాంపు ఇన్చార్జి తిప్పే స్వామికి వైద్య పరీక్షలు నిర్వహించిన శ్రీ బాలాజీ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులకు, సిబ్బందికి రోగులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో శాంతిరాం ఆసుపత్రి సిబ్బంది సాయి, సుందరేష్ ఫిజియోథెరపిస్ట్ ఎం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో సెమీ ఫైనల్స్ కు చేరిన పేస్.ఎన్.ఆర్. ఒలింపియాడ్ విద్యార్థులు..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,26**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక నెల్లూరు బస్టాండ్ లోని మున్సిపల్ స్కూల్ మైదానంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ క్రీడా పోటీల్లో క్రికెట్ విభాగంలో గుంటూరు ఆక్స్ఫర్డ్ మరియు పేస్ఎన్ఆర్ విద్యార్థుల మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో పేస్.ఎన్.ఆర్ విద్యార్థులు 45 పరుగుల తేడాతో భారీ విజయం సాధించారు.దీంతో పేస్ ఎన్.ఆర్.ఒలింపియాడ్ విద్యార్థులు సెమీ ఫైనల్స్ కు చేరినట్లు నిర్వహకులు జై భీమ్ ఫౌండేషన్ యూత్ ఆర్గనైజర్ చిక్కాల కిరణ్ కుమార్ తెలియజేశారు.ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారేళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏజె సొల్యూషన్ డైరెక్టర్ ప్రియా, హైకోర్టు న్యాయవాది మాన్నం సుధీర్ డి.ఆర్.ఎం.ఎం.హైస్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్రావు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు ఇచ్చిన పరిమితి మేరకే పొగాకు పండించాలి

## పొగాకు బోర్డు ఛైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్











**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు తో కలిసి కందుకూరు 1, 11 కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పొగాకు వేలం ను పరిశీలించి కంపనీ ప్రతినిధులను మంచి ధరలు ఇవ్వాలని కోరారు. అనంతరం రైతు సోదరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు 2023-24 పంట కాలానికి ఆథరైజ్డ్ కోటా కి మించి పండించిన పొగాకు అపరాధ రుసుము లేకుండా వేలం కేంద్రం లో అమ్ము కోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అని తెలిపారు. ఇది ఈ ఏడాది కి మాత్రమే అని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు పొలాలు, బారన్ లు లీజుకు తీసుకోవద్దని వచ్చే ఏడాది మార్కెట్ ఎలా ఉంటుందో చెప్పలేమని అందుకే బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పొగాకు బోర్డు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, వైస్ చైర్మన్ గుత్తా వాసు బాబు లకు అధికంగా పండించిన పొగాకు అపరాధ రుసుము లేకుండా చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. చివరగా ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పొగాకు బోర్డు చైర్మన్ ని, వైస్ చైర్మన్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి కె. రాజగోపాల్ రెడ్డి, రైతు నాయకులు తానికొండ రమణయ్య, రైతులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల ప్రేమికుడు డేటా ఎంట్రీ ఆపరేటర్ రవీంద్రారెడ్డి

కార్యాలయంలో అటెండర్ పోస్టు ఖాళీగా ఉండటంతో మొక్కల పెంపకం బాధ్యత తీసుకున్న రవీంద్రారెడ్డి.
మొక్కలు అంటే తనకు అమితమైన ప్రేమ అని వాటిని పెంచి పోషించడంలోనే ఆనందం ఉన్నది.
పచ్చదనంతో కళకళలాడుతున్న మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణం
-రవీంద్రారెడ్డిని అభినందిస్తున్న ఎంఈఓ లు తోటి ఉద్యోగులు.
ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టును భర్తీ చేసి కార్యాలయానికి సౌకర్యం, రక్షణ కల్పించాలని పలువురు విజ్ఞప్తి.







**కొమరోలు పెన్ పవర్ జూలై 26**

మొక్కలంటే అతనికి ఎంతో ఇష్టం. వాటిని పెంచి పోషించడంలోనే తనకు నిజమైన ఆనందం కలుగుతుందని అంటాడు డేటా ఎంట్రీ ఆపరేటర్ రవీంద్రారెడ్డి. మొక్కలను సంరక్షించి పెంచడం తన బాధ్యత కాకపోయినప్పటికీ ఆ బాధ్యత చేసేవారు లేకపోవడంతో తనే ఆ బాధ్యత తీసుకొని నిర్వర్తిస్తున్నాడు. వివరాలు లోకి వెళితే... కొమరోలు మండల విద్యాశాఖ అధికారి ఆలయం గ్రామానికి వెలుపల ఉన్నది. దాత సహకారంతో విశాలమైన స్థలంలో కార్యాలయం నిర్మించారు. కార్యాలయంలో ఇద్దరు ఎంఈఓ ల తోపాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, నలుగురు సిఆర్పిలు ,ఇద్దరు ఐఇఆర్టీలు, ఒక అటెండర్ పోస్టులు ఉన్నాయి. కార్యాలయం చుట్టూ విశాలమైన స్థలం ఉండటంతో వివిధ రకాల మొక్కలు నాటి చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టారు. అప్పట్లో కార్యాలయానికి అటెండర్ ఉండేవారు. అతడు కార్యాలయాన్ని శుభ్రం చేయడం ,మొక్కలకు నీరు అందించడం, రాత్రి వేళలో కాపలగా ఉండటం తదితర పనులు చేస్తుండేవాడు . అటెండర్ కార్యాలయంలో గల బోరు ,విద్యుత్ మోటారు సౌకర్యం ఉండటంతో అతడు మొక్కలకు నీరు పెడుతూ పెంచేవాడు. దీనితో అవి పెరిగి కళకళలాడుతూ ఉండేవి. అయితే గత ఏడాది క్రితం అటెండర్ పదవి విరమణ చేశాడు. ఆయన స్థానంలో మరొకరిని నియమించలేదు. దీనితో మొక్కలకు సకాలంలో నీరు అందించేవారు లేక అవి ముఖ్యంగా వేసవి కాలంలో దీనస్థితిలో ఉండేవి. నీటి ఎద్దడికి గురై కొన్ని మొక్కలు చనిపోయాయి కూడా. అటెండర్ లేకపోవడంతో కార్యాలయాన్ని ప్రతిరోజు శుభ్రం చేసేందుకు రోజువారి కూలి పై కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రత్యేక మనిషిని ఏర్పాటు చేసుకున్నారు. అయితే మొక్కలకు నీరు అందించి పెంచే బాధ్యత ఆ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా చేస్తున్న రవీంద్రారెడ్డి తీసుకున్నాడు. మొక్కలు నీటి సౌకర్యానికి నోచుకోక విలవిలలాడుతూ ఉండటాన్ని గమనించిన రవీంద్రారెడ్డి మనసు ద్రవించిపోయింది. దీనితో ఆయన మొక్కలను పెంచి పెద్ద చేసే బాధ్యత తోటి ఉద్యోగుల సహకారంతో తనపై వేసుకున్నాడు. ప్రతిరోజు ఉదయం కార్యాలయానికి రాగానే మొక్కలకు నీరు అందించడం, సాయంత్రం ఇంటికి వెళ్లేటప్పుడు మరొకసారి నీరు పెట్టడం తోపాటు వాటికి రక్షణ కల్పిస్తూ వాటిని ఇష్టంగా పెంచుతున్నాడు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు తెచ్చి నాటి, పెంచుతున్నాడు. దీనితో కార్యాలయ ఆవరణలో ఉన్న అన్ని రకాల మొక్కలు, చెట్లు కళకళలాడుతూ పచ్చదనాన్ని వెదజల్లుతున్నాయి. సెలవులలో సైతం రవీంద్రారెడ్డి ఉదయం సాయంత్రం కార్యాలయం వెళ్లి మొక్కలకు చెట్లకు నీరు అందిస్తున్నాడు .ముఖ్యంగా వేసవికాలంలో వాటిని మరింత జాగ్రత్తగా పెంచి పోషించే బాధ్యత తీసుకోవడంతో మొక్కలు చెట్లు వేసవి కాలంలో సైతం పచ్చ పచ్చగా కలకలలాడుతూ ఉండేవి. కార్యాలయంలో అటెండర్ లేకపోయినప్పటికీ రవీంద్రారెడ్డి తన డేటా ఎంట్రీ ఆపరేటర్ విధులను నిర్వర్తిస్తూనే కార్యాలయ ఆవరణలో ఉన్న మొక్కలు ,చెట్లను సంరక్షిస్తూ ఇష్టంగా పెంచడాన్ని ఎంఈఓ లు కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ రవీంద్రారెడ్డిని అభినందిస్తున్నారు. కార్యాలయాన్ని సందర్శించిన డివిజన్ జిల్లా స్థాయి అధికారులు సైతం కార్యాలయ ఆవరణలో పచ్చపచ్చగా పెరుగుతున్న చెట్లు మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేసేవారు. కార్యాలయంలో అటెండర్ పోస్టు ఖాళీగా ఉండటంతో రాత్రి వేళల్లో కార్యాలయానికి కాపలా ఉండే వారు లేకపోవడంతో ,కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లకు, ఇతర సామాగ్రికి , ప్రశ్నపత్రాలకు, పాఠ్యపుస్తకాలకు రక్షణ కరువైంది. కార్యాలయంలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టును భర్తీ చేసి, కార్యాలయానికి సౌకర్యం, రక్షణ కల్పించాలని ఎంఈఓ లు కార్యాలయ సిబ్బందితో పాటు మండల ప్రజలు, విద్యావేత్తలు కోరుతున్నారు.

## అడవిరాజుపాలెం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ-2 గోవర్ధన్

**ఐ.ఎఫ్.సి క్లాస్, భోజనం పరిశీలన**





**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 26**

మండలంలోని అడవిరాజుపాలెం గ్రామంలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలను మండల విద్యా అధికారి-2 గోవర్ధన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న మిడ్ డే మీల్స్ ను ఎంఈఓ పరిశీలించారు. ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంట శుభ్రంగా వండడం జరిగిందని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ.ఎఫ్.ఫీ ) సహకారంతో అందిస్తున్న విద్యాభోధనను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు అలంకారం విజయకుమార్ ఆరవ తరగతి విద్యార్థులకు తెలుగు పాఠం భోదించాడు. పిల్లలు కూడా ఆసక్తిగా చూస్తూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ.ఎఫ్.ఫీ) భోదనను విన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించాలి

**- సిపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు**

**కనిగిరి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జూలై 26**



పట్టణంలోని పలు మెడికల్ షాపుల్లో నకిలీ మందులు విచ్చల విడిగా రోగులకు విక్రయి స్తున్నారని అధికారులు వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు కోరారు. ప్రజలను మోసం చేయ డానికి కొన్ని ప్రముఖ బ్రాండ్లను పోలిన మందులను నకిలీ మం దులు మార్కెట్లో చలామణి అవు తున్నాయని ఆరోపించారు. పలు మెడికల్ షాప్ లలో 15%డిస్కౌంట్ ఇస్తు అడిగిన కంపీనీ లేవని వేరే కంపెనీ మందులున్నాయని నకిలీ మందులు ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. డిస్కౌంట్ మోజుతో ఆశపడి కొని రోగుల రోగం తగ్గక గుంటూరు, విజయవాడ హాస్పిటల్ లకు జబ్బు తగ్గక రోగుల జేబులకు చిల్లులు పడుతున్నాయని నకిలి మందులు వాడి కనిగిరిలో కొంతమంది రోగుల ఆరోగ్యాలు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నకిలీ మందులు చూడటానికి అసలు మందు లాగే పోలి ఉన్నాయని తెలిపారు. కనిగిరిలోనే కొన్ని మెడికల్ షాపుల్లో నకిలీ మందులు విచ్చలవిడిగా విక్రయించి రోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులు దుకాణాలను తనిఖీ చేసి నకిలీ మందులను నియంత్రించాలని, నకిలీ మందులను అమ్ముతున్న మెడికల్ షాప్ లపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రజా బంధు ప్రగడ కోటయ్య


# సేవలుస్ఫూర్తి దాయకం

**చీరాల, జూలై 26,పెన్ పవర్**



చీరాల నియోజకవర్గ అభివృద్ధి కి, చేనేతల అభ్యున్నతికి, ప్రజా బంధు ప్రగడ కోటయ్య సేవలు స్ఫూర్తిదాయకమని, మాజీ ఎం. పి., మాజీ ఎమ్మెల్సీ, చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరా మ కృష్ణమూర్తి అన్నారు. ప్రజా బంధు ప్రగడ కోటయ్య 110 వ జయంతి సందర్భంగా, చీరాల దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పా ర్క్ సమీపంలో ఉన్న, స్వర్గీయ ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహా నికి పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా చీరాల మాజీ శాసనస భ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి మాట్లాడుతూ, ప్రజా బం ధు ప్రగడ కోటయ్య ఆశయాల సాధనకై, కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల, వేటపాలెం మండలాల అధ్య క్షులు ఆసాది అంకాళ రెడ్డి, బొడ్డు సుబ్బారావు, దామర్ల శ్రీ కృష్ణ, దామర్ల శివయ్య, మాచ ర్ల మోహనరావు, అవ్వారు ము సలయ్య, ప్రగడ శేషశసైన, ము న్సిపల్ కౌన్సిలర్లు మామిడాల రాములు, తోకల అనిల్, గోలి జగదీష్, గోలి రవి, బత్తుల అని ల్, కంపా అరుణ్, కీర్తి వెంకట్రా వు, గొట్టిపాటి ఎబినేజర్, మల్లె ల లలిత రాజశేఖర్, యాతం మేరిబాబు, చీమకుర్తి బాలకృ ష్ణ, గుంటూరు ప్రభాకరరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, షేక్ కబీర్, కోడూరి ప్రసాద్ రెడ్డి, మహమ్మద్ నూర్, చిలుకోటి శ్రీనివాసరావు, గోలి గంగాధర్, అడుసుమల్లె వెంకట సుబ్బారా వు, మేడ వెంకటరావు, నల్లబో తు రాజకుమార్, ఎరిపిల్లి రమ ణ,బుర్ల సాంబశివరావు, కావూ రి రమణారెడ్డి, మేడిబోయిన రత్నారెడ్డి, పృథ్వి ధనంజయ, పర్వతం శ్రీనివాసరావు, కోటి రవి, బిట్రా శ్రీనివాసరావు, మా చర్ల ఆంజనేయులు, దేవరపల్లి కుమార్ బాబు, గుద్దంటి సుధా కర్, గుంటూరు వెంకట సుబ్బా రావు, దివి జయ రామ్, బక్కా అద్దంకి రెడ్డి, బక్క శ్రీనివాసరెడ్డి, తేళ్ళ రాంబాబు, నాదెండ్ల కోటే శ్వరరావు, షేక్ మస్తాన్, పల్లపో లు శ్రీనివాసరావు, పృధ్వి చంద్ర మోహన్, చుండూరి వాసు, అం దే కృష్ణ,బట్ట లీలానంద ప్రసాద్, ఆవుల అశోక్, మారుబోయిన పాపారావు, తులసి, బుర్ల శివ, సాదు రాఘవ, కట్టా గంగయ్య, షేక్ ఖాదర్, ఆవుల ఏడుకొండ లు, జాన్ చిరంజీవి, సల్లూరి అనిల్, బడుగు విమలాకర్, వాసిమల్ల బ్రదర్స్, ముట్టే ఆది శేషులు, నువ్వుల బ్రహ్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేనేత బంధు ప్రగడ కోటయ్య109వ జయంతి వేడుక



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 26**

చేనేత వృత్తి రక్షణకు, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు చేనేత నేత,చేనేత బంధు ప్ర గడ కోటయ్య అద్వితీయమైన పాత్ర పోషించారని అద్దేపల్లి- భట్టిప్రోలు పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చియ్య శాస్త్రి అన్నారు.శుక్రవారం ప్రగడ కోటయ్య 19 వ జయంతిని పురస్కరించుకొని భట్టిప్రోలు రథం సెంటర్లోనున్న ప్రగడ కోటయ్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ చేనేత వర్గాల ప్రయోజనాలు కాపాడటమే తన కర్తవ్యంగా భావించి ఆచార్య ఎన్జీ రంగాతో కలిసి జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ మాట్లాడుతూ జాతీయ చేనేత కాంగ్రెస్ కు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి చేనేత వృత్తి రక్షణకు విశేష కృషి చేశారన్నారు. శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యుని గా క్రియాశీలక భూమిక పోషించారన్నారు. ఎంపీటీసీ కవుతరపు పద్మావతి మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రభుత్వం ద్వారా చేనేత రంగానికి అనేక పథకాల అమలు చేయించారని చేనేత రంగం అభివృద్ధి తన ఊపిరిగా ఆయన జీవించారన్నారు. చేనేత వస్త్ర ఉత్పత్తులు రిజర్వేషన్ చట్టం రావడానికి ప్రగడ కోటయ్య కృషి అమోఘమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు చేనేత నాయకులు,చేనేత కార్మికులు,ప్రగడ కోటయ్య అభిమానులు పాల్గొన్నారు.




## నేడు గుడ్లూరు-1 సచివాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంపు

**నేటితో ముగియనున్న స్పెషల్ ఆధార్ సేవలు**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 26**

మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజల ఆధార్ ఎన్రోల్మెంట్ సౌక ర్యార్థం మరియు ఆధార్ అప్డేట్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకునేందుకు వీలుగా నేడు అనగా 27వ తేదీ శనివారం నాడు గుడ్లూరు-1 సచివాలయం నందు ఉదయం 9.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్పెషల్ క్యాంపు నిర్వహించబడునని ఈ క్యాంపు నందు జీరో టు ఫైవ్ ఇయర్స్ న్యూ ఎన్రోల్మెంట్ చేసుకునేవారు తప్పనిసరిగా వారి యొక్క ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, తల్లి మరియు తండ్రి యొక్క ఆధార్ కార్డులు, అదేవిధంగా ఐదు సంవత్సరములు దాటిన వారికి వారి యొక్క బయోమెట్రిక్ ఫింగర్స్ అప్డేట్ చేయించుకునేవారు వారి యొక్క చైల్డ్ ఆధార్ కార్డును మరియు వారి యొక్క తల్లిదండ్రులను తీసుకొని స్పెషల్ ఆధార్ క్యాంపైన్ సెంటర్ కు వచ్చి ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల ని ఎంపీడీఓ తెలియజేశారు. అదేవిధంగా హై స్కూల్స్ లో ఉన్న పిల్లలు మరియు కాలేజ్ విద్యార్థులు కూడా వారి యొక్క బయోమెట్రిక్ ను అప్డేట్ చేయించుకొనవలెను కాబట్టి ఈ స్పెషల్ క్యాంపెయిన్ వినియోగించుకోవాలనియు, అదేవిధంగా ప్రతి 10 సంవత్సరాలకు డాక్యుమెంట్స్ అప్డేట్ చేయడం గానీ వారి యొక్క ఫోటో మరియు బయోమెట్రిక్ అప్డేషన్ చేసుకునేవారు కూడా తప్పక స్పెషల్ క్యాంపెయిన్ నందు ఆధార్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించబడుతున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గుడ్లూరు చేరుకున్న జూనియర్, సీనియర్ ఇంటర్ పాఠ్య పుస్తకాలు

**- ఎంఈఓ-2 గోవర్ధన్**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 26**

మండలంలో విద్యాభోదన చేస్తున్న జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నెల్లూరు బుక్స్ డిపో నుండి శుక్రవారం రావడం జరిగినవని మండలం విద్యా అధికారి-2 గోవర్ధన్ తెలిపారు. ఈ ఇంటర్ పుస్తకాలను ఎంఐఎస్ కోఆర్డినేటర్ మల్లికార్జున దగ్గర ఉండి అన్లోడ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. గుడ్లూరు మండలంలో ప్రస్తుతం కేజీబీవీలో గతం నుండి ఇంటర్ విద్యాభోదన జరుగుతుండగా, ఈ విద్యా సంవత్సరం నుండి మండల కేంద్రమైన గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంటర్ విద్యా భోధన ప్రారంభం అయినది. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు అందించడం జరుగుతుందని ఎంఈఓ-2 గోవర్ధన్ తెలియజేశారు.

## ఎస్సీ హాస్టల్ నీ అకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ జాన్ ఇర్విన్



**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 26**

మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామంలోని ఎస్సీ హాస్టల్ నీ కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్ పరిసరాలను పరిశీలించారు.హాస్టల్లో మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు.హాస్టల్లో పిల్లలకు ప్రభుత్వం సూచించిన మెనూ పాటించాలని సూచించారు.అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మెనూ తప్పకుండా పాటించాలని స్కూల్ సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పనిచేస్తుందా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పనిచేస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.నూతన ఆర్వో ప్లాంట్ పాఠశాలకు వచ్చాయని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు.వెంటనే ఆర్డీఓ జాన్ ఇర్విన్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి పిల్లలకు మంచి నీరు అంచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంట తహశీల్దార్ షాజిదా వీఆర్వో పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం




**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 26**

కొనకనమిట్ల మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మురళీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుగుణమ్మ తెలియచేశారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించనున్నట్లు ఎంపిడిఓ సుగుణమ్మ పేర్కొన్నారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలంలో తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

# రైతులు ట్రైకోడెర్మియా తయారు చేసుకోవడం ఎంతో మేలు

## గిద్దలూరు వ్యవసాయ శాఖ ఏడిఏ బాలాజీ నాయక్




**బేస్తవారిపేట, పెన్ పవర్ జులై 26**

బేస్తవారిపేట మండలం లోని జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామం లో గిద్దలూరు సహాయవ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జీవ శిలీంద్ర నాశిని అయిన ట్రైకోడెర్మా విరిడి మరియు సుడోమోనాస్ ను తక్కువ పరిమాణం లో ఉపయోగించి ఎక్కువ ట్రైకోడెర్మా విరిడిని ఉత్పత్తి చేసుకునే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.బెడ్ తయారీ విధానం: ముందుగా ఒక పొర 50 కేజీల పశువుల ఎరువు తరువాత పొర 1 కేజీట్రైకోడెర్మావిరిడి పై బెల్లం నీళ్లను చెల్లి 10 కేజీల వేప పిండి ఒక పొరల వేసి మరల 50 కేజీల పశువుల ఎరువు 1 పై బెల్లం నీళ్లు చల్లి, నీడ ప్రదేశంలో ఉంచి గోనె పట్టలు కప్పి రోజు నీళ్లు చిలకరిస్తూ ఉండాలి.ఇలా రోజు చేస్తూ ఉంటే 15 నుండి 20 రోజుల్లో ట్రైకోడెర్మా విరిడి శిలీంద్రం వృద్ధి చెంది బూజు లాగాఏర్పడుతుంది.పంట వేసే ముందు అభివృద్ధి చెందిన ట్రైకోడెర్మా విరిడి పొలంలో వేదచల్లుకోవడం వలన నేల మరియువిత్తనం ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టవచ్చును. ముఖ్యంగా పంటలో వచ్చే ఎండు తెగులు వేరు కుళ్ళు తెగులు ను సమర్ధవంతంగా అరికట్టవచ్చును.రైతులు పచ్చిరొట్ట ఎరువులు అయినా జనము, జీలుగా మరియు పిల్లి పెసర తో పాటు వీటిని ఉపయోగించడం వలన రసాయనిక ఎరువులు మరియు పురుగు మందుల వాడకం తగ్గుతుంది. నేలస్వభావం మారుతుంది. కార్బన్ శాతం పెరుగుతుంది అని తెలియజేశారు. దీనివలన పంటలో తెగుళ్ల మరియు చీడపీడల ఉధృతి కూడా తగ్గుతుంది. పెట్టుబడి ఖర్చు కూడా తగ్గడం వలన రైతులకు లాభాదాయకంగా ఉంటుందని తెలిపారు. కావున రైతులందరూ ఈ పద్ధతిని అవలంబించి ట్రైకోడెర్మా విరిడినీ ఉత్పత్తి చేసి వాడవలసిందిగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు డి బాలాజీ నాయక్, బెస్తవారిపేట మండల వ్యవసాయ అధికారిని చెక్క జక్కం మెర్సి, జేబీ కిష్టాపురం వీఏఏ షేక్ జుబేర్, జె బిస్తాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 30 శాతం పై సబ్సిడీ కందులు విత్తనాలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 26**

మండలం లోని చిన్నదోర్నాల గ్రామం లో 30% రాయితీ పై కంది ఎల్ ఆర్ జి-52 రకాన్ని గ్రామ సర్పంచ్ గుండారెడ్డి పోలమ్మ పంపిణి చేయడము జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారి. జవహర్ లాల్ నాయక్,మాట్లాడుతు మండలానికి 10 క్వింటాలు మంజూరు అయినాయి. కావలసిన రైతులు పట్టాదారు పసుపుస్తకం, ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్ తీసుకొని కంది విత్తనాలు పొందాలని తెలిపారు. కంది విత్తనాలు పూర్తి ఖరీదు :139.80/కేజీ, రాయితీ - 41.94/కేజీ, రైతువాట :97.86/కేజీ, 30% రాయితి. కావున కావలసిన రైతులు కంది విత్తనాలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, యం. రాజేంద్ర ప్రసాద్, జి వెంకటరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సేవలు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 26**

అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవి రాజుపాలెంలోని నిరుపేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ హాబీబ్ ,షేక్ జిలాని ,షేక్ ఇబ్రహీం ,పఠాన్ కరిముల్లా, షేక్ యాసిన్ ,షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరు పాఠశాలలో శిక్ష సప్తాహ



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 26**

భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తా హ కార్యక్రమం శుక్రవారం ఎంఈఓ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డే-6 లో నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పాఠాలను ఎలా బోధించాలి, ట్యాబులను విద్యార్థులు ఎలా ఉపయోగించాలి అదేవిధంగా ఐ ఫ్ టి ప్యానల్ ఉపయోగించి పాఠాలు ఎలా బోధించాలో మండల విద్యాశాఖ అధికారి-2 దేవరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "21 వ శతాబ్దంలో విద్యాబోధనలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అనేది చాలా కీలకమైనదని, ఉపాధ్యాయులందరూ నూతన బోధన పద్ధతుల ద్వారా బోధించాలని అన్నారు."ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారి, గుర్రం మురళీ మోహన్,తదితరులు ఉన్నారు.

## హక్కులపై అవగాహన కలిగి ఉండాలి....డాక్టర్ బొడ్డపాటి దాసు

### పౌరులందరికీ సమాన హక్కులు పోరాడి సాధించుకోవాలి...అడపా అశోక్





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 26**

హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండల కేంద్రంలో ఉన్న మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో శుక్రవారం అంగన్వాడి టీచర్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బొడ్డపాటి దాస్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, ఆన్లైన్లో మోసాలు, బాల కార్మిక వ్యవస్థ రద్దు, బాల్యవివాహాల వ్యవస్థ రద్దు, పోక్సో చట్టము, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అథారిటీ చట్టము, సమాచార హక్కు చట్టం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టలపై అవగాహన కల్పించారు. అనంతరం నాదెండ్ల మండల ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కులు అనేది మన జాతీయత, నివాస స్థలం, లింగం, జాతీయ లేదా జాతి మూలం, రంగు, మతం, భాష లేదా మరేదైనా హోదా ఏదైనా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు. వివక్ష లేకుండా మనమందరం మానవ హక్కులకు సమానంగా అర్హులం. ఒక మనిషి మంచి జీవితాన్ని గడపడానికి హక్కులు ప్రాథమిక అవసరాలు, ఇవి రాష్ట్ర చట్టపరమైన కోడ్ ప్రకారం గుర్తించబడ్డాయి అని అన్నారు.

**సమాన హక్కులు పోరాడి సాధించుకోవాలి...అడపా అశోక్...:** హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అడపా అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమే అని, రాజ్యాంగం ద్వారానే న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ అన్ని ఏర్పడతాయని, దీని ద్వారానే రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించారని అన్నారు.ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వాన్ని, బానిస వ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలనే, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కులను కల్పించవలసిన సంబంధిత ప్రభుత్వాలు అధికారులు అమలు పరచటం లో ఉద్దేశం పూర్వకంగా తాత్సారం చేసినట్లయితే వాటిని పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందని .పౌరులందరికీ సమాన హక్కులు కల్పించటం లో అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని చెప్పారు.

**ఒకరి పై ఇంకొకరు వివక్షత చూపితే నేరం...వీరాంజనేయులు...:** ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కన్వీనర్ గుంజి వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. క్రిమినల్ నేరాభియోగాలపై గాని, తన హక్కులను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్ర, నిష్పాక్షిక ట్రైబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక, బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉందని. సమాజంలో అందరికీ సమాన హక్కులు అవకాశాల కల్పించటం కోసం మావంతు కృషి సహకారం అందిస్తామని వారు తెలిపారు. బాధితులకు అండగా హ్యూమన్ రైట్స్ పనిచేస్తుంది ..షేక్ దరియ వలి. పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సెక్రటరీ షేక్ దరియావలి. మాట్లాడుతూ మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవాళి అంతరాత్మకు గాయం చేశాయి. భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులను చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)తో రక్షించాలి.అవగాహన సదస్సుల ద్వారా అవి సాధ్యపడతాయని. సమాజంలో జీవిస్తున్న భిన్నమైన ప్రజలు మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించటం అవసరం ఉందని

గతంతో పోలిస్తే ప్రజల్లో చైతన్యం పెరిగిందని హక్కులపై కూడా అవగాహన పెరగడం శుభపరిణామమన్నారు. పల్నాడు జిల్లా కన్వీనర్ పూనూరి కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళల హక్కుల పై అవగాహన కల్పించారు.అనంతరం సిడిపిఓ శాంతకుమారి

మాట్లాడుతూ హక్కులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని, వాటిని ఇతరులకు తెలియజేయడం మన కర్తవ్యం. మనం హక్కుల్ని పొందాలంటే హ్యూమన్ రైట్స్ వల్లే మన హక్కులు మనం ఎలా పొందాలో తెలుస్తుందని తెలిపారు.హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ ని సభ్యులందరూ కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ రెజినా. సిడిపిఓ శాంతకుమారి అడిషనల్ సిడిపిఓ నిర్మలారాణి.మూడు మండలాలు చెందిన సూపర్వైజర్లు సిడిపిఓ కార్యాలయ సిబ్బంది. చిలకలూరిపేట హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కొచ్చర్ల చందు, హ్యూమన్ రైట్స్ పట్టణ సెక్రెటరీ పెనుమాల మనోహర్.చిలకలూరిపేట నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు సుందర్ బాబు ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు దేవరకొండ శ్యామ్ పల్నాడు జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా రాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పూనూరి కృష్ణ కుమారి వ్యవహరించారు.

## నూతన తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల వైసీపీ నాయకులు



**పెన్ పవర్ పామూరు జూలై 26**

మండలం కోడిగుంపల పంచాయతీ పరిధిలోనీ మీరాపురం గ్రామంలో శుక్రవారం నూతన తెలుగు బాప్టిస్ట్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల నాయకులు.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య,సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,పోలినేని శ్రీనివాసులు,కరణం వెంకటరావు,మన్నెం మాధవ,కోప్పల్లి నాగరాజు,మాటూరి మహేష్,ఎలికా అచ్చయ్య,ఎలియేజర్,రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సాల్మన్ రాజు,పాస్టర్లు చిట్టిబాబు, ఎలీసా,రవి, కృపయ్య,ప్రశాంత్, రాజేష్,వెంగయ్య, ప్రేమ్ కుమార్ మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రోటోకాల్ చైర్మన్ ను కలిసిన చీరాల ప్రతినిధులు



**చీరాల, జూలై 26,పెన్ పవర్**

జనసేనపార్టీ డిస్ప్లినరి, ప్రోటో కాల్ చైర్మన్ వేములపాటి అజ య్ కుమార్ ని, జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ ప్రతినిధులు,మర్యాదపూర్వకంగా కలిశా రు. చీరాల నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి, ఇతర సమస్యల ను వివరించారు. ఈ సందర్భం గా అజయ్ కుమార్ మాట్లాడు తూ, అన్ని సమస్యలు త్వరలో నే పరిష్కారం అవుతాయని, సమస్యలను పార్టీ అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అడిగిన వెంటనే అపా యింట్మెంట్ ఇచ్చి, సావధానం గా సమస్యలు విన్న అజయ్ కుమార్ కి, చీరాల నియోజక వర్గ కార్యవర్గం తరుపున, ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి తోట రాజశేఖర్, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు మామిడాల శ్రీని వాసరావు, జనసేన పట్టణ నాయకులు హనుమకొండ కిషోర్, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పాలవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పారిశుధ్య పనులు అకస్మిక తనిఖీలు నిర్వహణ..

### మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదేశాల మేరకు...మున్సిపల్ కమిషనర్ చుక్కల గోవిందా రావు పారిశుధ్యం పనులు అకస్మిక తనిఖీలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 26**

మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మునిసిపల్ కమీషనర్ చుక్కల గోవిందా రావు పట్టణంలో పారిశుధ్యం పై వార్డులలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా కమీషనర్ పట్టణము లోని 22,23,వార్డులలో పర్యటించడము జరిగినది అదే విధముగా సంబంధిత సిబ్బంది కి పట్టణము లో పారిశుధ్య నిర్వహణ పై ఎటువంటి నిర్లక్ష్య ధోరణి లేకుండా విధులు నిర్వర్తించాలి అని తెలియజేసారు ప్రజల వద్ద నుండి ఏవైనా ఫిర్యాధులు వచ్చినచో వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా తెలియజేసారు ఈ కార్యక్రమము లో కమీషనర్ వెంట శానిటరి ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్. శానిటరి సెక్రటరీ లు పాల్గొన్నారు.




**మంచినీటి చెరువులను పరిశీలించిన...కమిషనర్ గోవిందరావు**




నాగార్జున సాగర్ రైట్ కెనాల్ అధికారులు మంచి నీటి అవసరముల కొరకు నీటిని విడుదల చేయగా కెనాల్ ద్వారా ది.21.07.2024 రాత్రి 9.00 గం లకు చిలకలూరిపేట చెరువులకు నీరు వచ్చాయని. ఆ నీరు వచ్చే విషయం మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముందస్తుగానే అధికారులకు తెలియజేసి చెరువులకు నీరు పట్టే ఏర్పాట్లు చేసుకోవాలని వారు ఇచ్చిన ఆదేశముల మేరకు చెరువులను నింపుటకు 620 హెచ్ పి .కెపాసిటీతో డీజిల్ మోటార్లు, ఎలక్ట్రికల్ మోటార్లు, ఇసుక బస్తాలు, తూముల వద్ద కాపలా కొరకు మనుషలను చేరువల వద్ద తదితర ఏర్పాట్లను శుక్రవారం నాడు మున్సిపల్ కమిషనరు చుక్కల గోవింద రావు పరిశీలించి నీరు వృధాగా పోకుండా చెరువులను నింపు ప్రక్రియలో జాగ్రత్తగా ఉండాలని, నీరు పట్టు సమయములో చేపల వేటకు అనుమతి ఇవ్వకుండా మరియు అనుమతి లేకుండా ఎవరు చెరువు పరిసర ప్రాంతముల యందు తిరగకుండా పహారా కాయుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు . ఈ కార్యక్రమములో మునిసిపల్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ , అసిస్టెంట్ ఇంజనీర్ చల్ల శ్రీనివాస రావు.కాంట్రాక్టర్ కాట బత్తుని శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

### సబ్ కలెక్టర్ రాహుల్ మీనా -రోగుల వైద్య సేవలపై ఆరా తీసిన సబ్ కలెక్టర్

### వైద్యశాలలో జరుగుతున్న కోల్డ్ వార్ పై సబ్ కలెక్టర్ దృష్టికి -రోగులకు మంచి వైద్యం అందించండి





పెన్ పవర్, కంభం జూలై 26

కంభం ప్రభుత్వ వైద్యశాలను మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో స్వయంగా మాట్లాడి వారి సదుపాయాలను వైద్యం గురించి ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుల ఆదేశించడం జరిగింది .అక్కడే ఉంది సమస్య సబ్ కలెక్టర్ రాహుల్ మీన వచ్చిన విషయం తెలుసుకున్న అనేకమంది స్వయంగా ఆయనను కలుసుకొని వైద్యశాలలో వైద్యుల మధ్య జరుగుతున్న కోల్డ్ వారిపై సబ్ కలెక్టర్ కు వివరించడం జరిగింది. రోగులకు అందుతున్న భోజన సదుపాయాలను పరిశీలించడం జరిగింది. వైద్యశాల ప్రాంగణాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. కొంతకాలంగా వైద్యుల మధ్య విభేదాలు పొడ చూపడంతో పేద ప్రజల వైద్యం సంగతి పక్కన పెడితే వైద్యశాల పనితీరుపై చాలామంది పెదవి విరుస్తున్నారు. వైద్యశాల వివరాలను స్థానిక వైద్యుల ను అడిగి తెలుసుకునడం జరిగింది. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మరోసారి వైద్యశాలను సందర్శించి రోగులతో పాటు అక్కడ జరుగుతున్న తీరును సున్నితంగా గమనించాలని అనేకమంది అభిప్రాయపడుతున్నారు.

## ఆగష్టు 7న సర్వసభ్య సమావేశం



**వీసీపల్లి పెన్ పవర్ జూలై 26**

వచ్చే నెల( ఆగష్టు) 7 న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకట సుబ్బారావు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు. సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ సమగ్ర సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

## బదిలీ పై వెళుతున్న గిద్దలూరు తహసిల్దార్‌కు ఆత్మీయ వీడ్కోలు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు 2024 సమయంలో గుంటూరు జిల్లా నుండి బదిలీపై ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలానికి బదిలీ పై వచ్చి తిరివి తన స్వంత జిల్లా కు గిద్దలూరు తహాశిల్దార్ బదిలీ పై వెళుతున్న జి సిధ్ధార్ధ ను తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది విఆర్వో లు శుక్రవారంనాడు ఘనంగాసత్కరించి వీడ్కోలు పలికారు ఎన్నికల సమయంలో ఏ ఆర్వో గా ఆర్వో కు అండదండ గా విధులు నిర్వహించి ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపించి జిల్లా ఉన్నతాధికారులు నుండి ప్రసంశలు పొందారని ఆయన సేవలను పలువురు కొనియాడారు కాకుండా తహాశిల్దార్ గా గిద్దలూరు ప్రజలకు సముచిత సేవలను అందించారన్నారు అయితే ఎన్నికల అనంతరం తిరిగి సొంత జిల్లాకి బదిలీపై వెళ్తున్నారన్నారు తహశీల్దారు జి. సిద్ధార్థ ఈప్రాంతంలో అందించన సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తున్చుకొంటారని పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ముస్తాక్, డిప్యూటీ తహశీల్దర్ ఏ ఎం వి వి సుబ్బారావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జె. వెంకటయ్య, ఎలక్షన్ సీనియర్ సహాయకులు జి. భాస్కర్, మరియు విఆర్వో సంఘం జిల్లా అధ్యక్షులు వై. పి. రంగయ్య తదితరులు పాల్గొని తహాశిల్దార్ జి సిద్దార్ధ ను పులమాలు ధుశాలువా ల తో ఘనంగా సన్మానించారు.

## 29న జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 26**

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ఆందోళన, నిరసన కార్యక్రమాల్లో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భట్టిప్రోలు లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు జరగనందున ఆయా సహకార సంఘాల లోని కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించలేని దుస్థితిలో ఉన్నందున తక్షణమే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి గత కొన్ని సంవత్సరాలుగా సహకార సంఘాలకు; రాయితీల రూపంలో ప్రభుత్వం చెల్లించవలసిన రూ 106 కోట్లను చెల్లించి,సహకార సంఘాల పురోభివృద్ధికి తోడ్పడాలని,నేతన్న నేస్తాన్ని రూ 24 వేల నుంచి రూ 36 వేలకు పెంచి మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికునికి,ఉప వృత్తిలో ఉన్న చేనేత కార్మికులకు వర్తింపజే యాలని తదితర సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, చేనేత కార్మికులు కే. వీరమోహనరావు, దోకుపర్తి రామారావు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# భాస్కర్ గౌడ్ ఆదర్శప్రాయుడు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 26**

ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా కృషి చేసే యెనుమల భాస్కర్ గౌడ్ వంటి నాయకులు ఇక లేరని చెప్పటమే బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల అంబేద్కర్ భవనంలో బీసీ సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బీఎస్పీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు అధ్యక్షతన బీసీ, బడుగు, బలహీన వర్గాల రాష్ట్ర నేతగా, న్యాయవాదిగా ప్రజా సమస్యలపై పోరాడిన యెనుముల భాస్కర్ గౌడ్ సంతాప సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక మాట్లాడుతూ ప్రతి సమస్యపై పూర్తిస్థాయిలో అధ్యాయనం చేసి పరిష్కారం దిశగా కృషి చేసే నాయకుడు భాస్కర్ గౌడ్ అని కొనియాడారు. నేటి ప్రతి వ్యవస్థలోని నిర్వాహక, నాయకత్వ, పాలన బాధ్యతలను కలిగి ఉండి విషయ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. సమస్యలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు విశ్లేషణాత్మకమైన అవగాహన కలిగిన నిర్ణయాలు తీసుకోపోవటమే పేద, మధ్య తరగతుల అభ్యున్నతి సాధ్యం కావటం లేదన్నారు. సిపిఐ సీనియర్ నేత జే బి శ్రీధర్ మాట్లాడుతూ అందరితో ఆప్యాయుత, ప్రేమానురాగాలతో మాట్లాడే నాయకుడు నేటి సమాజానికి దూరమవ్వటం బాధాకరమన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాదు మాట్లాడుతూ స్థానిక పరిసర ప్రాంతాల్లో వృద్ధులకు ఆసరాగా ఉత్తమ సేవలు ఇచ్చే విధంగా వృద్ధాశ్రమాన్ని నెలకొల్పాలని భాస్కర్ గౌడ్ చివరి దశలో తాపాత్ర పడ్డారని వివరించారు. సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసరావు (మేద) మాట్లాడుతూ బీసీ భవన్ నిర్మాణం చేయాలని తాను ఎంతగానో ప్రయత్నం చేశాడని వివరించారు. బీఎస్పీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసిన గుదే రాజారావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేదల సమస్యల పరిష్కారం దిశగా తలలో నాలికలాగా భాస్కర్ గౌడ్ పని చేశారని కొనియాడారు. న్యాయవాది బీసీ సంక్షేమ సంఘం జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్ మాట్లాడుతూ తన అభ్యున్నతి మరిచి సమాజ అభ్యున్నతపై పోరాడిన నిస్వార్థపరుడు ఆయనని కొనియాడారు. పీవోడబ్ల్యూ మండల నాయకులు పల్లవి మాట్లాడుతూ మహిళల సమస్యలు ఏమైనా ఉన్నాయని తన దృష్టికి వస్తే అలుపెరగని పోరాటం చేసిన నేతగా ఆయన నిలిచారన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ రాజేష్, డిబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దారా బాబురావు, వికేసి పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు సలగల చంటిబాబు, బీసీ నేత కేశవులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, వెంకటేశ్వర్లు, శివమ్మ, ఎంపీ రంజాన్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శీలం రోజన్ బాబు, జిల్లా అధ్యక్షులు ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### పొదిలి ఎస్ ఐ జి కోటయ్య



**పొదిలి, పెన్ పవర్ జూలై 26**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య కోరారు శుక్రవారం నాడు పొదిలి పట్టణంలోని ఎస్ వి కే పి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు తదితరవాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రకాశం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఎస్ ఐ కోటయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ కోటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు విద్యార్థుల కు



విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైన దాని, ఆ దశలో ఎటువంటి తప్పులు చేసినా, వాటి ప్రభావం బంగారు భవిష్యత్తుపై ఉంటుందని హెచ్చరించారు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకొని, వారి తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను సఫలం చేయాలని ఎస్ ఐ కోటయ్య సూచించారు అనంతరం కళాశాల పాలకవర్గం విద్యార్థులకు విలువైన సందేశాన్ని ఇచ్చేందుకు విచ్చేసిన ఎస్ ఐ కోటయ్యను సాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎస్సీ కాలేజీ బాలుర హాస్టల్

# వార్డెన్ రాజేష్ పై చర్యలు తీసుకోండి

### ఎస్ఎఫ్ఐ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**

జిల్లావ్యాప్తంగా హాస్టల్లో సర్వేలు చేస్తున్న నేపథ్యంలో గిద్దలూరు లోని పిఆర్ కాలనీలో గల ఎస్సీ బాలుర కాలేజీ హాస్టల్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు విద్యార్థులు ఈ ఈ సంధర్భంగా ఆ వసతి గృహంలో ఉంతున్న విద్యార్థులు వసతి గృహంలో ని పలు సమస్యలను ఎస్ ఎఫ్ ఐ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఎస్ ఎఫ్ ఐ నాయకులు అసహనం వ్యక్తంచేశారు వసతి గృహ విద్యార్థులు చేసిన ఆరోపణలను ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు వసతి గృహంలో మెనూ ఏమాత్రం అమెలుచేయటంలేదని తాము నివాసం ఉంటున్న గదుల్లో విద్యుత్ సౌకర్యం లేదని విద్యుత్ తీగలు క్రిందకు వ్రేలాడుతూ ప్రమాద భరితంగాఉన్నాయని విద్యార్థులు ఆరోపించారని వారు పేర్కొన్నారు. ఇక మరుగు దొడ్లు అశుభ్రంగా ఏమాత్రం రిపేరులకు నోచుకోక ఉన్నాయని పరిసరాలు శుభ్రంగా లేవన్నారు ప్రధానంగా వసతి గృహ సంక్షేమాధికారి విధులకు సకమంగా హాజరు కాయటం లేదని పలితంగా సమస్యల వలయంలో తాము కూరుకు పోతున్నామని ఆరోపించారు కాకుండా ఈ వసతిగృహ సంక్షేమాధికారి రాజేష్ ఇక్కడ ఇంచార్జ్ అని అందుకే ఈ హాస్టల్ పై సవతి ప్రేమ చూపిస్తూన్నారని ఆరోపించారు వసతిగృహా సంక్షేమాధికారి రాజేష్ అర్ధవీడు ఎస్సి బాలుర హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్ కాగా గిద్దలూరు ఎస్సి కాలెజి హాస్టల్ కు ఇంచార్జి గా నియమించారు ఈయన 60 కి మీ ల దూరం ప్రయాణించి గిద్దలూరు కు రావలసి ఉందని దాంతో ఆయన సరిగా హాస్టల్ విధులకు రాలేక పోతున్నారని విద్యార్థులు తెలిపారు గతం లో ఈయన పై పలు ఆరోపణలుకుడా ఉన్నాయని అయినా ఉన్నతాధికారులు ఈ వార్డెన్ కు రెండు హాస్టల్స్ అపగించారని పేర్కొన్నారు దేనితో ఏ హాస్టల్కు న్యాయం చేయలేకపోతున్నాడని విద్యార్థులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు ఈ వార్డెన్ ను హాస్టల్ బాధ్యతల నుంచి వెంటనే తప్పించి విద్యార్థులకు నాణ్యమైన భోజన హాస్టల్, పర్యవేక్షణ సౌకర్యం కల్పించాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ప్రారంభోత్సవము






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 26**

సూర్యలంక బీచ్ రోడ్డు వివేకానంద కాలనీ అడ్డరోడ్డు వద్ద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ శాఖ ను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారా సింగ్ నాయక్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ప్రభుత్వ రంగ సంస్థ. తమ యొక్క 5181 శాఖను శుక్రవారం ప్రారంభించామని తెలిపారు. డిపాజిట్ స్కీమ్స్, రిటైల్ లోన్స్, అగ్రికల్చరల్ లోన్స్, లోన్స్ మరియు ఇతర ప్రభుత్వ అనుబంధ స్కీమ్స్ అదనంగా బ్రాంచ్ మీ సౌకర్యం మేరకు సురక్షితమైన సేఫ్ డిపాజిట్ లాకర్స్ అందిస్తుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని పట్టణ, గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో ఇ. వెంకటేశ్వరరావు రీజనల్ హెడ్, శ్రీమతి ప్రసన్న రాణి అసోసియేట్ డీన్ అగ్రికల్చర్ కాలేజీ, బి.కె ప్రసాద్ చీఫ్ మేనేజర్, శ్రీమతి ఆర్ మణిమేఘలై బ్రాంచ్ మేనేజర్,ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల అభ్యర్థన మేరకు డ్రైనేజీ పూడిక పనులు ప్రారంభించిన దొనకొండ సర్పంచ్





**దొనకొండ, పెన్ పవర్ జూలై 26**

దొనకొండ మేజర్ పంచాయితీ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ మరియు పంచాయతీ కార్యదర్శి ఎస్ డేవిడ్ వారి ఆధ్వర్యంలో ప్రజల విన్నపాలమేరకు ఎన్నో సంవత్సరాల నుంచి మురుగునీరు ప్రవహిస్తూ రోడ్డుపై ప్రవహిస్తున్న తరుణంలో పలువురు ప్రజలు రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రజల అభ్యర్థనలు మేరకు తక్షణమే పంచాయతీ అధికారులు సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ స్పందించి కాల్వ పూడిక తీయించి నీరు నిల్వ ఉండకుండా క్లియర్ చేయడమైనది ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మా విన్నపాలను అంగీకరించి తక్షణమే మురుగునీరు నిలువ లేకుండా చేసిన పంచాయతీ అధికారులకు సర్పంచ్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, షేక్ ఫయాజ్, సిహెచ్ మణికంఠ, కొల నాగరాజు,మాలపోలు చెన్నయ్య,రాయన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల వసతి కోసం భవంతిని మంజూరు చేయండి

### కేంద్ర మంత్రికి టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థన



**పల్నాడు జిల్లా పెన్ పవర్ ప్రతినిధి జూలై 26**

మాచర్లలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో విద్యార్థులకు వసతి సదుపాయం కల్పించేందుకు గాను.. మాచర్ల పట్టణంలోనే ఖాళీగా ఉన్న భారత ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భవనాన్ని లీజు కింద ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ.. కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ ను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్రమంత్రి కి వినతి పత్రాన్ని సమర్పించారు. హాస్టల్ సౌకర్యం కోసం ప్రభుత్వ భవనం లేకపోవడంతో వసతి గృహాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మాచర్ల పట్టణంలోని వివిధ కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నిరుపేద బాలికలు విద్యనభ్యసిస్తున్నారని, వారికి భవనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. మాచర్ల పట్టణంలో భారత ప్రసార మంత్రిత్వ శాఖ వారి సిబ్బంది కోసం ఇరవై గదులతో భవనాన్ని నిర్మించింది, కానీ అవి ఉపయోగంలో లేవు, అలాగే, భారత ప్రసార మంత్రిత్వ శాఖ ఈ భవనాన్ని లీజుకు ఇచ్చేందుకు సుముఖంగా ఉందని..వెనుకబడిన తరగతులకు చెందిన బాలికలు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఖాళీగా ఉన్న భవనం లీజుకు అనుమతి ఇవ్వాలని కోరారు.దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపి శ్రీకృష్ణా దేవరాయలు తెలిపారు .

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com